జూన్ 19 న విడుదల అయిన రాల్లన్ ప్రొడక్షన్సు 'గెహరాదాగ్' లో కోళిగా మాలాసిన్హా

తృతీయ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

న్యూఢిల్లీలో వచ్చే ఏడాది జనవరి 8 నుంచి 21 వరకూ

తృతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాన్ని 1965 జనవరిలో ఏర్పాటు చేయాలని యిప్పుడు నిర్ణయించారు భారత చలనచిత్ర ఎగ్జిబిషన్ సహకారంతో కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ యీ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది న్యూఢిల్లీలో యీ చలన చిత్రోత్సవం 1965 జనవరి 8 నుంచి 21 వరకూ జరుగుతుంది. ఆ తరువాత, అంతర్జాతీయ చలనచిత్ర వారోత్సవాలు కలకత్తా, మద్రాసుల్లో జనవరి 22 నుంచి 28 వరకూ బొంబాయిలో జనవరి 29 నుంచి ఫిబ్రవరి 4 వరకూ జరుగుతాయి

1961 లో జరిగిన ద్వితీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలోవలె కాక, యీ ఉత్సవంలో చలన చిత్రాల పోటీ వుంటుంది. ఈ పోటీలో అన్ని దేశాలూ పాల్గొనవచ్చును, ప్రతిదేశమూ ఒక కథా చిత్రాన్నీ ఒక చిన్న చిత్రాన్నీ యీ పోటీకి పంపవచ్చును.

ఈ చలన చిత్రోత్సవాన్నిగురించి చలనం దన్న భారత అభ్యర్థనను పారిస్‌లోని చలన చిత్ర నిర్మాతల సంఘాల అంతర్జాతీయ సమాఖ్య పరిశీలిస్తోంది.

రవి చంద్ర ఫిలింస్ వారిచే పిల్లల చిత్రం నిర్మాణ యత్నం

రవి చంద్ర ఫిలిమ్స్ సంస్థకు క్రింద పిల్లల చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు శరవేగంగా సాగుతున్నవి. ఈ చిత్రంలో ప్రముఖ తారాగణమంతా నటించడమే కాకుండా నూతన నటీనటులు కూడా నటిస్తారు. విద్వాన్ కణ్వశ్రీ రచనక్రింద పేపరువర్కు జరుగుతోంది. పంగితంలో కొత్తదనంకోసం- ఎస్ రాజేశ్వరరావు, సుసర్ల దక్షిణామూర్తి, రమేష్‌నాయుడు ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం నిర్వహిస్తారు. ఛాయాగ్రహణం కె. జానకిరామ్, దర్శకత్వం లక్ష్మీ కుమార్ రెడ్డి, నిర్మాత కె. ఎల్ చౌదరి, హైదరాబాదులో నిర్మించబోవు ఈ చిత్రాన్ని ఎక్కువ భాగం ఔట్ డోర్ దృశ్యాలు హార్‌స్లీ హిల్స్‌వద్ద చిత్రీకరిస్తారు.

నెహ్రూ జీవితంపై ఫిల్మ్స్‌శాఖ ప్రత్యేక డాక్యుమెంటరీ

కీ. శే. పండిత నెహ్రూ జీవితం ఇతివృత్తంగా ఒక ప్రత్యేక డాక్యుమెంటరీ చిత్రం తియ్యాలని ఫిల్మ్‌శాఖ ఉద్దేశిస్తున్నది. ఇందు నిమిత్తం అనేక విషయాలను సేకరించడం జరుగుతున్నది. దేశవ్యాప్తంగా ఈ చిత్రం త్వరలోనే విడుదలకాగలదని ఆశించబడుతోంది.

శ్రీ నెహ్రూ గతించిన నాటినుంది ఇప్పటి వరకూ ఫిల్మ్‌శాఖ నాల్గు వార్తాచిత్రాలనూ, ఒక డాక్యుమెంటరీ చిత్రం నిర్మించి దేశవ్యాప్తంగా విడుదల చేసింది.

నెహ్రూ అస్థినిమజ్జన కార్యక్రమంపై డాక్యుమెంటరీ

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అస్థికలను దేశంలోని వివిధ పుణ్యనదులలో నిమజ్జనంచేసే సమయంలో ప్రజలు శ్రద్ధాంజలి ఘటించడం భారతీయ వార్తా చిత్రంలో చూపబడింది. ఈ వార్తా చిత్రం జూన్ 19 వ దేశమంతటా విడుదల చేయబడింది.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కోరిక మనన రించి ఆయన చితాభస్మంలో కొంతభాగాన్ని విమాన దళం దేశమంతటా వివిధ ప్రాంతాలలో వెదజల్లటాన్ని గూడా ఈ చిత్రంలో చూపించారు.

పునాసంచివచ్చిన మంత్రుల ప్రతినిధివర్గం శ్రీ శే. ప్రధాన మంత్రికి శ్రద్ధాంజలి ఘటించటానికి శాంతిఘాట్ వద్ద పుష్పగుచ్ఛాన్ని వుంచటం, ఆ తర్వాత శ్రీపతి ఇందిరాగాంధీని కిలుసుకొని పునా ప్రజలు, అధ్యక్షుని తరపున విచారాన్ని వెలిబుచ్చటం కూడా ఈ వార్తా చిత్రంలో చూపించారు

శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించడానికి నైరోబి, లండన్ నగరాలలో జరిగిన సభలను విదేశీ విశేషాలలో చూపించారు.

శ్రీ వినోబాపై ఫిలింస్ డివిజన్ డాక్యుమెంటరీ

ఫిలింస్ డివిజన్ ఇటీవల తీసిన "ఉత్తమ మానవుడు శ్రీ వినోబాభావే' అనే డాక్యుమెంటరీ చిత్రం ఈనెల 19 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల అయింది

ఈ చిత్రంలో ప్రస్తుతకాలంలో ఉత్తమ విద్వాంసుడుగా, ఋషిగా పేరెన్నికగన్న ఆచార్య వినోబాభావే జీవిత చరిత్రను చిత్రీకరించారు. శ్రీ వినోబాభావే రోజువారీ కార్యక్రమం. ఆయన నిరంతరకృషి. ఆయన ఆలోచనా పద్ధతి, పాదయాత్రతో ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ఆయన చేస్తున్న సేవ ఈ చిత్రంలో వివరించారు

గయాలో జన్మించిన ఆయన బాల్యం బరోడా పాఠశాల, కళాశాలలో ఆయన విద్యాధ్యయనం వారణాసిలో ఆయన ఆశ్రమ జీవితం. 1916 లో వార్ధాలో గాంధీ సందర్శనం తాలూకు దృశ్యాలు ఈ చిత్రంలో చూపారు.

భూదాన్‌యజ్ఞ చరిత్రకూడా ఈ డాక్యుమెంటరీ చిత్రంలో సవివరంగా చిత్రీకరించబడింది.

సినిమా

విజయవాడలో "అమరశిల్పి జక్కన్న" శత దినోత్సవం

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారు నిర్మించిన 'అమరశిల్పి జక్కన్న' (ఈస్ట్‌మన్ కలర్) చిత్రము 27-8-64 వ తేదీన విడుదలయి విశాలాంధ్ర అంతటా విజయవంతంగా ప్రదర్శించబడుతోంది 3-7-1964 వ తేదీతో 100 రోజులు పూర్తవుతుంది. నాలుగు, ఐదు కేంద్రాలలో 100 రోజులుగా దిగ్విజయంగా ప్రదర్శింపబడుతున్న 'అమరశిల్పి జక్కన్న' చిత్రం శతదినోత్సవం 5-7 64 వ తేదీన విజయవాడలో జరుగబోతున్నది ఈ శతదినోత్సవంలో చిత్రంలోని నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొంటారు తెలుగులో ప్రప్రథమంగా ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఘనత శ్రీ రంగారావే దక్కింది. తెలుగు చలనచిత్ర రంగంలో ఒక శిల్పి జీవిత చరిత్ర చిత్రము శతదినోత్సవం జరుపుకొనుట ఇదే తొలిసారి.

అశ్వరాజ్‌వారి 'శ్రీ సత్యనారాయణ మహాత్మ్యం'లో కృష్ణకుమారి

గౌరీ ప్రొడక్షన్సువారి తదుపరి చిత్రం

ఇటీవల "బంగారు తిమ్మరాజు" చిత్రాన్ని నిర్మించిన గౌరీ ప్రొడక్షన్సువారు గత నెలలో మరొక జానపద చిత్రాన్ని ప్రారంభించారు. శ్రీ వి. విశాలాచార్య ప్రారంభోత్సవం చేశారు ప్రారంభంనాడు రాజశ్రీ పై ఒక పాటను, రాజశ్రీ, కాంతారావులపై ఒక యుగళగీతాన్ని దృశ్యీకరించారు. ఇందులో యింకా రాజనాల, బాలకృష్ణ, రామకృష్ణ, ప్రభాకరరెడ్డి, వాణిశ్రీ, గీతాంజలి నటిస్తున్నారు. సంగీతం కోదండపాణి, ఛాయా: వేణు, దర్శకత్వం: జి. విశ్వనాథ్, విడుదల: పూర్తా

భారత నాటక కళాపరిషత్తు (కాకినాడ) వారు మేనెల 21 వ తారీఖున జరిపిన, నాటక పోటీలలో రసమంజరి అప్పు (కాకినాడ) వారు ప్రదర్శించిన "చూడబోతే చుట్టాలే" నాటకంలో ఏసు కొండల పాత్రధారి శ్రీ కె ఏ. నాయుడుగారు నాటక పోటీలలో ఉత్తమ నటుడుగా ఎన్నికయినారు.

"వీరాభిమన్యు"

రాజలక్ష్మి ప్రొడక్షన్సువారు తెలుగులోను, తమిళంలోను భారీ ఎత్తున నిర్మిస్తున్న 'వీరాభిమన్యు' చిత్రం 1965 ఫిబ్రవరి ప్రాంతాలలో రాజశ్రీ ఎక్సర్సుద్వారా విడుదల చేయబడవచ్చును. జూలైలో నిర్మాణం ప్రారంభమౌతుంది.

తెలుగుచిత్రంలో ఎన్. టి రామారావు, కాంతారావు, రేలంగి, శోభనబాబు అంజలీదేవి, ఎస్. వరలక్ష్మి, కాంచన మొదలగునవారు నటిస్తున్నారు. దర్శకత్వం: వి. మధుసూదనరావు, రచన పముద్రాల సంగీతం: కె వి. మహదేవన్ ఛాయ రవికాంత్ నగాయిచ్

తమిళ చిత్రంలో జెమినీగణేశన్, బాలాజీ అంజలీదేవి, ఎస్ వరలక్ష్మి, కాంచన, రాజన్, నాగేశ్ మొదలగునారు నటిస్తున్నారు దర్శకత్వం, సంభాషణలు: ఎ. ఎస్. ఎ. స్వామి, పాటలు: కన్నదాసన్, సంగీతం కె వి మహదేవన్, ఛాయ రవికాంతనగాయిచ్.

ఈ చిత్రాల నిర్మాతలు శ్రీ సుందరలాల్ నహతా, శ్రీ డూండీ

త్వరలో విడుదల కానున్న అన్నపూర్ణావారి "డాక్టర్ చక్రవర్తి'లో కవీంద్రగా జగ్గయ్య, మాధవీలతగా సావిత్రి.

పోటీపార్టీ కార్యక్రమం

(శీర్షిక పేజీ తరువాయి)

యెందుకు విస్తరింపబడుతూ వుంది? 1962 నవంబర్‌లో బడాబూర్జువావర్గ దినపత్రికలన్నీ నెహ్రూను దించివేయాలని ప్రయత్నించినా, నెహ్రూ ప్రధానమంత్రిగానే యెలా నిలబడగలిగినాడు? ప్రభుత్వ విధానంలోని మూడు ముఖ్యఅంశాలయిన ప్రభుత్వ రంగంమీదా, లైసెన్సుమీదా, పరిమిత భూనంస్కరణలమీదా, బడా బూర్జువావర్గం రాజకీయ ప్రతినిధులూ మితవాద అభివృద్ధి నిరోధకుల రాజకీయ ప్రతినిధులూ యెందుకు క్రమబద్ధంగా దాడిచేస్తున్నారు?

చివరలో ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న మితవాద అభ్యుదయ నిరోధకుల వెనుక యే వర్గం వున్నది?

చిత్తు కార్యక్రమ రచయితలు యీ విధంగా అన్నారు. "దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులూ విప్లవ ప్రతిఘాత శక్తులూ స్వతంత్రపార్టీ కార్యక్రమంలో స్పష్టంగా వ్యక్తీకరణ పొందినాయి. అభివృద్ధి నిరోధకశక్తులన్నింటినీ తన పతాక కింద ఐక్యం చేయడానికి స్వతంత్రపార్టీ ప్రయత్నిస్తున్నది" (పేజీ 53)

రాజ్యాంగ యంత్రం బడా బూర్జువా నాయకత్వం కిందవుంటే బడా బూర్జువా వర్గానికి వ్యతిరేకంగావున్న అభివృద్ధి నిరోధక దోరణులకూ, విప్లవ ప్రతిఘాత దోరణులకూ యే వరం ప్రాతినిధ్యం వహిస్తున్నది? యీ ప్రశ్నకు సమాధానంలేదు

వాస్తవంలో స్వతంత్రపార్టీని గురించి వారు ప్రస్తావించడం సందర్భరహితమైనది. మితవాద అభివృద్ధి నిరోధకుల మీద గాక మొత్తం కాంగ్రెసుమీద చిత్తు కార్యక్రమం దాడిచేస్తున్నది రాజ్యాంగ యంత్రమూ, పాలకపార్టీ, బడాబూర్జువావర్గ నాయకత్వం కిందవున్నాయనే సాకుతో. మితవాద అభివృద్ధి నిరోధకశక్తులు వర్గసంబంధంలేని రాజకీయ దోరణి బయల్దుగా, ఈ దాడి చేస్తున్నది.

చిత్తు కార్యక్రమంలో స్వతంత్రపార్టీని గురించి చెప్పిన ఆకాశమాటలూ విజయవాడలో కామ్రేడ్ అజయఘోష్ యిచ్చిన ఉపన్యాసం నుండి దాదాపు యథాతథంగా తీసుకోబడినాయి. (నూతన పరిస్థితి, మన కర్తవ్యాలు - పేజీ 49) కానీ స్వతంత్రపార్టీ వర్గ స్వభావం గురించివున్న పేరాను యుక్తిగా వదలివేసినారు. అందులో కామ్రేడ్ అజయఘోష్ యీవిధంగా అన్నారు:

స్వతంత్రపార్టీకి ఫ్యూడల్ వర్గాలనుండీ అమెరికా అనుకూలురనుండీ, యింకా అటువంటి శక్తులనుండీ, వచ్చే మద్దతుగాక, దేశంలోని అత్యంత అభివృద్ధి నిరోధకులైన గొప్ప గుత్త పెట్టుబడిదారులలో కొందరినుండి కూడా సహాయం వస్తున్నది"

(నూతన పరిస్థితి, మన కర్తవ్యాలు-పేజీ 49)

చిత్తు కార్యక్రమ రచయితలు స్వతంత్రపార్టీని గురించిన ఈవర్ణనను జాగ్రత్తగా వదలివేసినారు ఎందుకంటే భారతరాజ్యాంగయంత్రం "బడా పెట్టుబడిదార్ల నాయకత్వం కింద" వున్నదని తాము చేసిన వర్ణనకు అది అనుగుణంగా లేదు గనుక కాని వీరి వర్ణన మౌలికంగా తప్పు. పాలకపార్టీకి వ్యతిరేకంగా మితవాద అభివృద్ధినిరోధ శక్తి ఉద్భవించడమూదీనివిధానమూ వీరి వర్ణనను పూర్వపక్షం చేస్తున్నాయి.

మితవాద అభివృద్ధి నిరోధకులగురించి కామ్రేడ్ అజయఘోష్ చేసిన పై వర్ణనను ఆ తరువాత 1962 లోనూ, 1963 లోనూ జరిగిన ఘటనలు ఉజ్జ్వలంగా ధృవపరిచినాయి. అందుకనే యీ చిత్తు 'కార్యక్రమ' రచయితలు దాన్నిగురించి మౌనంవహించినారు మితవాద అభివృద్ధి నిరోధకుల వర్గ స్వభావంపట్ల వారు వహించిన మౌనమే వారి పరిశీలనలోని విస్పారతను బట్టబయలు చేస్తున్నది.

విడివాదులు అవలంబించిన యీ కార్యక్రమం భారతదేశ ఎదిగితిని గురించిన దోషభూయిష్ట పరిశీలన మీద ఆధారపడిందని స్పష్టంగా తెలుస్తున్నది. భారతదేశ పరిస్థితిలోని అసలు సారాన్ని గురించి కామ్రేడ్ అజయఘోష్ యీ విధంగా అన్నారు:

"నెహ్రూ ప్రభుత్వ విధానాలు, విదేశరంగంలోనూ, స్వదేశరంగంలోనూ, యథాతథంగా బూర్జువా విధానాలుగానే వున్నాయి అదే సమయంలో కాంగ్రెసుసంస్థమీద మితవాదులు క్రమపద్ధతిగా మరింత ధృఢతరంచేసి, ప్రభుత్వాన్ని మితవాదంవైపు మళ్ళించడానికి కృషిచేస్తున్నాడు. వాళ్ళుచేసిన బాలా ప్రయత్నాలు విరోధింపబడినాయి కాంగ్రెస్ లోపలనే విధానాలమీద తీవ్రవైరుధ్యాలు ఉత్పన్నమైనాయి. అనేక సమస్యలమీద ప్రభుత్వాన్ని మితవాదంవైపు మళ్ళించడంలో వాళ్లు కృతకృత్యులైనారుకూడా, (పై గ్రంథం-పేజీ 6-7)

ఇది 1961 లో కామ్రేడ్ అజయఘోష్ చెప్పింది. అప్పటినుండీ, జాతీయ బూర్జువావర్గం యొక్క పార్టిలన కాంగ్రెస్‌లో అంతర్విభేదాలు మరింత తీవ్రమైనాయి.

జాతీయ బూర్జువావర్గంలోని మితవాదులకూ, అభ్యుదయ వాదులకూ కుదిరిన రాజీఫలితంగా యే ర్పడినా యకత్వంచేత యీ జాతీయ బూర్జువావర్గ రాజ్యాంగయంత్రం నడిపింపబడుతూవుంది. సంక్షోభం తీవ్రమయ్యేకొద్దీ మితవాదంవైపు మళ్ళించడానికి బడా బూర్జువావర్గం రాజీనాయకత్వంమీద తిరుగుబాటు చేస్తున్నది ఈ సమయంలో కమ్యూనిస్టుపార్టీ కర్తవ్యం అతివాదంవైపు మళ్ళించడానికి జాతీయ ప్రజాతంత్ర సంఘటన యేర్పరచడం,

ఈ చారిత్రిక పరిస్థితుల దృష్ట్యానే "ప్రజల ప్రజాతంత్ర" కార్యక్రమాన్ని అందనాయేయ వలసివుంది. టూర్పు యూరప్ దేశాలలోనూ, కొన్ని ఆసియా దేశాలలోనూ యుద్ధానంతరం ప్రజల ప్రజాతంత్ర ప్రభుత్వాలు యేర్పడిన చారిత్రక పరిస్థితికి స్పష్టంగా చాలా జేరావుంది.

కార్మికవర్గ నాయకత్వం కింద ప్రజల ప్రజాతంత్ర సంఘటన అనే దాన్ని వర్తమాన భారతదేశ పరిస్థితికి యాంత్రికంగా వర్తింపజేయలేము. ఎందుకంటే జాతీయ బూర్జువా వర్గనాయకత్వం సామ్రాజ్యవాదంతో కలిసిపోలేదుగనుక. ప్రజలకు నాయకత్వం వహించే దానికి శక్తి తుద ముట్టలేదు గనుక.

అది రాజీమార్గం అవలంబిస్తున్నది. కాని సామ్రాజ్యవాదాన్నీ, ఫ్యూడలిజంనూ ఇంకా వ్యతిరేకిస్తున్నది. ప్రజల ప్రజాతంత్ర దేశాలలోవలె సామ్రాజ్యవాద అనుకూల బడా బూర్జువావర్గ అధికారాన్ని కూలదోసి జాతీయ విముక్తి సాధించే రాజకీయ కర్తవ్యానికి, భారత దేశంలో మన రాజకీయ కర్తవ్యానికి చాలా తేడా వుంది. మన నూతన కర్తవ్యం జాతీయ ప్రజాతంత్ర సంఘటన నిర్మించడం. ప్రజల ప్రజాతంత్ర సంఘటన నిర్మించడం కాదు అని విజయవాడ మహాసభలో అచ్చితంగా మార్క్సిరింప బడింది.

జాతీయ ప్రజాతంత్ర సంఘటనలో ఐనా, ప్రజల ప్రజాతంత్ర సంఘటనలో ఐనా జాతీయ బూర్జువావర్గానికి క్రియాత్మక స్థానం వుంది. భేదం యేమంటే ప్రజల ప్రజాతంత్రంలో రాజ్యాంగ యంత్రంలో కమ్యూనిస్టుపార్టీ నాయకపాత్ర వహిస్తుంది గనుక కార్మికవర్గ నాయకత్వం నిర్ణయాత్మకంగా వుంటుంది. కానీ జాతీయ ప్రజాతంత్రం ప్రధానంగా రెండు రాజకీయ శక్తుల సమ్మేళనం. జాతీయబూర్జువావర్గంలోని అభ్యుదయ అంశాల నాయకత్వంకింద ప్రజలూ. కమ్యూనిస్టు పార్టీ ద్వారా కార్మికవర్గ నాయకత్వంకింద వున్న ప్రజలూ, కలిసిన సమ్మేళనం.

అభివృద్ధి వ్యతిరేకులకు వ్యతిరేకంగా అభ్యుదయ ప్రజాతంత్ర దేశభక్త శక్తులలో సమైక్యత పాదుకొడమే ఆ కమ్యూనిస్టుపార్టీ నిర్వహించవలసిన నాయకత్వపాత్ర. సహజంగా, యీ ఐక్య సంఘటన సాగించే ఉద్యమ ఫలితంగానే జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వం ఉద్భవిస్తుంది

ప్రజల ప్రజాతంత్రం రెండు దశలు గడచిన ఆ రెండు దశలూ ఒకదానితో ఒకటి యెంతగా మిళితమైనాయంటే, ప్రజల ప్రజాతంత్ర విప్లవం ముగిసిన తర్వాత అది కార్మికవర్గ నియంతృత్వంగా మార్చబడింది. జాతీయ ప్రజాతంత్రంలో, జాతీయ బూర్జువా వర్గంలోని అభ్యుదయ పక్షమూ, కార్మికవర్గమూ అధికారంలో భాగస్వాములుగా వుండడంద్వారా, గుత్త వ్యతిరేక ప్రజాతంత్ర విప్లవం నిర్వహింపబడుతుంది.

అది పోషణీయంగా పరివర్తన చెందడమూ, అప్పుడు దాని రాజ్యాంగయంత్ర స్వరూపమూ, వర్గ సంబంధాలు కార్మికవర్గానికి అనుకూలంగా మారడం మీద ఆధారపడతాయి దానంతట అదే ఒక కార్మికవర్గ నియంతృత్వ స్వరూపంగా మారదు.

జాతీయ ప్రజాతంత్ర సంఘటన కమ్యూనిస్టుపార్టీ యొక్క తక్షణ కీలక కర్తవ్యం అనే నినాదం యీ క్రింది వాస్తవ పరిస్థితినుండి కూడా ఉత్పన్నమౌతున్నది 'మితవాద శక్తులలో పెద్దభాగం కాంగ్రెస్‌లోపల వున్నాయి, అదే సమయంలో మన రాజకీయ మిత్రులలో అధికభాగంకూడా కాంగ్రెసులోపలనే వున్నారు"

ఈ మాటలలో, జాతీయ ప్రజాతంత్ర ఐక్య సంఘటన గురించిన యథార్థ సమస్యను కామ్రేడ్ అజయఘోష్ వ్యక్తం చేశారు. కాబట్టి, ఆయన చెప్పినట్లు 'రాజకీయ స్వాతంత్ర్యాన్ని స్థిరపరచ కోడానికీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్నీ, విదేశాంగ విధానాన్నీ, ప్రభుత్వ రంగాన్నీ, భూ సంస్కరణలనూ మొదలైన వాటిని రక్షించుకోడానికీ, జరిగే పోరాటంలో కాంగ్రెసు లోపల ప్రజాతంత్రవాదులనూ కాంగ్రెసులోని సాధారణ సభ్యులనూ మన మిత్రులుగానూ, మన రాజకీయ సహచరులు కాగలవాళ్లగానూ, మనం చూడాలి. మనది సోదర పైఖరిగా వుండాలి" (నూతన పరిస్థితి మన కర్తవ్యాలు-పేజీ 63)

ఇది మొత్తం కాంగ్రెసుతో ఐక్యసంఘటన అనే సంఘాకాదు, కాంగ్రెస్‌లోని జాతీయ బూర్జువావర్గంలో ఒక భాగంయొక్క నాయకత్వంకిందవున్న అభ్యుదయ ప్రజాతంత్ర దేశభక్త శక్తులతో మాత్రమే ఐక్యసంఘటన అనే సంఘా.

వామ పిడివాదుల చిత్తు కార్యక్రమం ప్రతిపాదించేది యిదికాదు. దాని తక్షణ కర్తవ్యం కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంకింద ప్రజల ప్రజాతంత్రప్రభుత్వం నెలకొల్పడం

అటువంటి సంఘటన కాంగ్రెస్ లోపలి ప్రజాతంత్ర దేశభక్త శక్తులను లెక్కలలోకి తీసుకోదని స్పష్టంగా తెలుస్తూవుంది కాంగ్రెస్‌లోని ప్రజాతంత్రశక్తులు స్వాతంత్ర్యాన్ని స్థిరపరచుకోడానికీ మితవాదప్రతీపశక్తులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్నీ విదేశాంగ విధానాన్నీ రక్షించుకోడానికీ పోరాడడానికి సిద్ధంగా వున్నారు. కాని కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని అంగీకరించడానికి సిద్ధంగాలేరు

'కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంకింకికి రావడానికి సిద్ధంగావున్న శక్తులు మాత్రమే ఐక్య సంఘటనకు తగిన శక్తులుగా ముందే నిర్ధారణ చేయబడింది. జాతీయ బూర్జువావర్గ పార్టీగా కాంగ్రెసుపార్టీ సామ్రాజ్యవాదంవైపు పోయిందనే నిర్ధారణతో, 1948 రెండవపార్టీ మహాసభయొక్క రాజకీయ సిద్ధాంతం యీ నిర్ధయానికి వచ్చింది.

1951 కార్యక్రమం జాతీయ బూర్జువావర్గం లోని కొన్ని అంశాలను ప్రజల ప్రజాతంత్ర ఐక్యసంఘటనలో చేర్చింది. జాతీయ బూర్జువా వర్గంయొక్క పాలకవర్గాలు సామ్రాజ్యవాద అనుకూలురు వున్నందున, సామ్రాజ్యవాదానికి అమ్ముడుపోకుండావున్న జాతీయ బూర్జువావర్గ అంశాలనుకూడా నడిపించడానికి కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే మిగిలిందన్న అభిప్రాయంతో 1951 కార్యక్రమం ఆ విధంగా చేసింది.

భారత కమ్యూనిస్టుపార్టీచేత క్రమక్రమంగా మధురలోనూ, పాల్ఘాట్‌లోనూ, అమృతసర్‌లోనూ, ఆఖరున విజయవాడలోనూ, తిరస్కరింపబడినయీ వామపిడివాద దోరణి మరోరూపంలో యీ చిత్తు కార్యక్రమమైంది.

చైనా ఏజెంట్లా?

(శీర్షిక పేజీ తరువాయి)

ప్రదర్శిస్తున్నారు. దానిని చైనా కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా అంగీకరించుచున్నది కూడా.

భారతదేశంలో చీలికలు పెట్టేవారికి ఇతరచోట్ల చీలిపోయిన సహచరులతో సన్నిహితత్వం లేనట్లయితే చీలికలు వాంఛనీయమని అవసరమనీ చెప్పే పెకింగ్ సిద్ధాంతంతో వారు ఏకీభవించని పక్షంలో ఇతరచోట్ల చీలిపోయిన వారి పైఖరిని కనీసం ఖండించి చీలికల "సిద్ధాంతాన్ని తిరస్కరించమనండి! ఈ విషయమై వారిమౌనమే అంతా స్పష్టం చేస్తోంది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రధానమైన వివాదాంశాలపైన భారతదేశ కమ్యూనిస్టుపార్టీ స్థూలంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీతో ఏకీభవించుచుందని చెప్పడంలో అది ఏమాత్రం సంకోచించదు. ఈ రెండు పార్టీలు మాస్కో పత్రికలు అనుగుణంగా అడంచలంగా నిలబడియున్నాయికాబట్టి ఇది సహజమే.

ఇది "మాస్కో దండయాత్రనిలించితే దాని కనుగుణంగా నృత్యంచేయడం అనీ, "భారత కమ్యూనిస్టుపార్టీ సోవియట్ ఏజెంట్" అనీ గుత్త వ్యాపార పత్రికలు అంటే అనవీయంది.

ప్రధాన వివాదాంశాలపై చైనా కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత పోకడతో పూర్తిగా ఏకీభవించుతున్నారనేవారిపై వచ్చిన అభియోగాన్ని చీలికలుపెట్టేవారు నిరాకరించదలచితే, ఈ విభేదాలను బహిరంగంగా భారత ప్రజానీకానికి తెలియచేయనివ్వండి భారత కమ్యూనిస్టుపార్టీ అంతరంగిక వ్యవహారాలలో పెకింగ్ బాహాటంగా జోక్యం కలుగజేసుకోడాన్ని ఖండించమనండి.

అంతవరకూ, సోవియట్‌కమ్యూనిస్టుపార్టీకి భారత కమ్యూనిస్టుపార్టీకి, ప్రపంచంలోనిఅత్యధికసంఖ్యాక కమ్యూనిస్టుపార్టీలకు వ్యతిరేకంగా చైనా కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత పైఖరిని పోటీ పార్టీవారు బలవరచుతున్నారని ఆరోపించుతున్నందుకువారెవరినీ నిందించ నవసరంలేదు.

సూరత్ ఘర్ కథ

(4 వ పేజీ తరువాయి)

లో 3 21 లక్షల మణుగులు, 1962-63 లో 4 73 లక్షల మణుగులు వుంది. ఈ రెండు సంవత్సరాల ఉత్పత్తియొక్క మొత్తం విలువ 9 కోట్ల రూపాయలుంటుంది. ఒక్క 1962-63 లోనే ఆ క్షేత్రానికి 12 65 లక్షల రూపాయలు లాభం వచ్చింది. 27,800 ఎకరాలలో వ్యవసాయపు పనులు సాగాయి. 1963-64 లో ఖరీఫ్ పంటలు 7 810 ఎకరాల భూమిలో పండించబడ్డాయి వాటిలో 514 ఎకరాలలో వరి, 599 ఎకరాలలో చెరకు 1,040 ఎకరాలలో పత్తి పండించబడ్డాయి రాబి పంటలు 17 590 ఎకరాలలో పండించబడ్డాయి. దానిలో 8,825 ఎకరాలలో గోధుమ పండించ బడింది.

సూరత్‌ఘర్‌లో బాగా పండిన పంట, ఎకరానికి 39 మణుగుల గోధుమ, 43 మణుగుల వరి, 24 మణుగుల జొన్న, 15 మణుగుల అవాలు, 17 మణుగుల బజ్రా, 13 మణుగుల పత్తి, దామాషా చెరకువంటి ఎకరానికి 800 మణుగులుంది. ఇవన్నీ దేశంలో బాగా పండిన పంటలలోనే లెక్క.

పశువులను, కోళ్ళ మొదలైన వాటిని, పండ్లతోటలను పెంచడంలో సూరత్‌ఘర్‌క్షేత్రం మంచి అభివృద్ధి సాధించింది.

సూరత్‌ఘర్ క్షేత్రం సాధించిన విజయాలు ఎంతప్రోత్సాహకరంగా వున్నాయంటే, వాటిని చూచి భారతప్రభుత్వం ఇంకా అలాంటి కొత్త వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడాని కున్న అవకాశాలేమిటో పరిశీలించి వివేచకను సమర్పించదలసినదిగా కోరుతూ 1959 లో దాన్లే కమిటీ అనే ఒక ఉన్నతాధికారకమిటీని నెలకొల్పింది. పెద్ద పెద్ద ఆహారధాన్యపు విత్తలను ఏర్పాటు చేయడంలో సోవియట్ యూనియన్‌లో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల పాత్రను కూడా దృష్టిలో పెట్టుకోవాలని అదే శించింది. దాని ఫలితంగానే సూరత్‌ఘర్ దగ్గరలో జెక్సర్‌లో మరో 10 వేల ఎకరాల ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించబడింది ఆ క్షేత్రానికి కావలసిన యంత్రసామగ్రిని కూడా సోవియట్ యూనియన్ సప్లయి చేస్తుంది.

భారత ఆర్థిక వ్యవస్థలో సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రానికున్న ప్రాముఖ్యతను గురించి ప్రముఖ సోవియట్ వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్త ఎ తులునికోవ్ ఇలా వివరించారు. 1959 డిసెంబరు 2వ తేదీన న్యూఢిల్లీలో 'వెనుకబడివున్న ఆర్థిక వ్యవస్థలలో ఆహార ఉత్పత్తి సమస్యలు' అన్న విషయమై జరిగిన చర్చలలో ఇలా అన్నారు "రెక్కలను బట్టి చూస్తే మీ దేశంలో ప్రభుత్వ ఆధీనంలోవుంటే సాగుకాకుండా బంజరుగా పడివున్న భూమి 9 7 కోట్ల ఎకరాలుంది. ఇందులో కనీసం 2 5 కోట్ల ఎకరాలను తీసుకున్నా ఒక్కొక్కటి 2500 ఎకరాలు గల 100 ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పవచ్చును. ఇవన్నీ కలిపి ఎకరానికి 8 టన్నులే పండిందనుకున్నా మరో 30 లక్షల టన్నుల గోధుమ పండిందగలదు. ఈ చర్య దేశంలో ఆహార కొరతను తీర్చగలదు."

కథ:

అన్నమ్మ

— మైత్రేయ

ఆ సంవత్సరం వర్షాలు బాగా కురిశాయి. ఊరి అన్నివీధుల్లోనూ యిండ్ల ముందున్న మేటలు కొట్టుకుపోయి గుండ్లుపడ్డాయి ఏ వీధిలో చూసినా గజం దదరపు స్థలం అటూ కనబడటంలేదు.

నాంచారమ్మ యింటి ముందు గోతులు పైయిండ్లవాళ్ల వాడకం నీటితో నిండి రొచ్చుగుంటలుగా తయారయి చాలా అసహ్యంగా వున్నాయి.

నాంచారమ్మ చాలా పేదరాలు. విరంగు పేమో ఏకాకిగానే జీవిస్తోంది ఆమెకు తోడుగాను, జీవనానికి, ధారకానికి ఆసరాగాను ఓ పాడి గేదె కూడా వుంది. పిడకలు కూడా చేసుకొని అమ్ముకుంటూ వుండేది

ఆవిడ యిల్లు పూరిదే. అయినా గోడలు మాత్రం గచ్చుని ముందుకొద్దిపాటిమెట్లావుంది. వీధిరోడ్డువైపులా అరుగులువున్నయ్ అవి గచ్చుచేసేప్పుడే పూజలు, గన్న వేయించేసింది కానీ మేస్త్రీతోచెప్పి

గేదెను ఇంటిముందు కట్టేస్తుండట చేత,

రేడియో

సోమవారం, జూన్ 22
శక 1886 ఆషాఢ 1

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం 6-40 ఆం వా 6-45 హై రిలే 6-50 సూక్తిముక్తావళి 7-00 తె వా: 7-10 ప్రసార విశేషాలు 7-20 కదంబం: 7 30 మధ్యపరపు సద్యావతి 8-00 ఆం వా 8-15 హై రిలే 8-30 హై వలె 9-00 సమాప్తి

మధ్యాహ్నం 12-30 కార్మికులకు 1-00 మధ్యపరపు సద్యావతి 1-30 ఫిల్మ్‌సంగీతం 1-40 ఆం వా: 1-50 తె వా: 2-00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా 6-15 ప్రస్తుతాంశం 6-20 సరం (కదంబం వాయిదా) 7-00 తె వా 7-15 భక్తిగీతి 7-30 హై వలె 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా 9 15 ఉ వా 9-30 మ రిలే 10-00 ఆం వా 10-30 వాతావరణ సూచన సమాప్తి - జనగణమన

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-40 ఆం వా: 6-40 ధర్మపురి రామాయణ కీర్తనలు, 6 45 కిరాతార్జునీయం, 7-00 తె వా, 7-10 సంకీర్తనం 7-30 బ భువనేశ్వరి 8-00 ఆం వా 8-10 లలిత సంగీత 8-30 బయాల్ 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 కి రిలే 1 00 బయాల్ 1-30 లలితసంగీతం 1-40 ఆం వా: 1-50 తె వా 2-00 హై వలె 2-10 ఉ వా 2 20 హై వలె 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-15 ప్రస్తుతాంశం 6-20 సరం (కదంబం వాయిదా) 7-00 తె వా 7-15 భక్తిగీతి 7-30 హై వలె 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా 9 15 ఉ వా 9-30 మ రిలే 10-00 ఆం వా 10-30 వాతావరణ సూచన సమాప్తి - జనగణమన

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.3 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6 30 హై ఎ.వలె 7-45 సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హై ఎ వలె: 9-30 సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై ఎ వలె, 2-00 బ భువనేశ్వరి 2-30 సమాప్తి

సాయంత్రం 6-00 హై ఎ.వలె 6-20 గ్రామస్థులకు 7-00 తె వా 7-15 గ్రామస్థులకు 7-30 ఎస్ ఏనాకపాణి సంగీత కచేరీ 8-30 ధ రిలే 8-40 పరిషదుపన్యాసం 8-50 విరామసంగీతం 8-55 హై ఎ. వలె 9-15 అంగ్లమున 9-25 విరామసంగీతం 9-30 హై ఎ వలె: 10-35 వాతావరణ సూచన సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-40 ఆం వా: 6-45 మంగళగానం 7-00 తె వా: 7-15 వాద్యగోష్ఠి 7-30 మ. ఎ. వలె: 8-00 ఆం. వా: 8-15 సమాప్తి

211.3 మీ 1420 కిలోసై

41.90 మీ 7160 కిలోసై

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు 12-30 సమాప్తి

1-00 కదంబం 1-30 ఆం. వా: 1 40 తమంజరి: 1 50 తె వా 2-00 సమాప్తి

211.3 మి (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం వా: 6-05 మ ఏ వలె: 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 వి సుధోదన 7-00 తె వా 7-15 సంగీతమాల 7-30 సంధ్యావందనం శ్రీనివాసరావు. 8-00 శ్రోతలకోరిన పాటలు 8-30 సంధ్యావందనం శ్రీనివాసరావు 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం వా: 9-15 అంగ్లమున: 9-30 శ్రేయోలిపి (శుభోధ ఘోష్ బెంగాలీ నవలకు/తెలుగు నాటకీకరణం) రచన మద్దిపట్ల సూరి 10-35 సమాప్తి - జన గణ మన

రు. 100 లు బహుమతి

పై ఫొటోలో గం పున్నం ఎపుల్లారావు వయస్సు 18 సంలు చామనఛాయ ఈ నెల 12 వ తేదీన ఇల్లు విడచి ఎక్కడికో వెళ్ళిపోయినాడు జాడ తెలిసినవారు దిగువ అడ్రసుకు అప్పగించిన అప్పులిచ్చి రు. 100/- లు బహుమతి యివ్వబడును.

ఎపుల్లారావూ!

నీవు వెళ్ళినప్పటినుంచీ అందరూ దిగులుతో సరిగా అన్నముకూడా తినటలేదు నీ తల్లి నీ మీద బెంగతో మంచము పట్టనది ఎక్కడవున్నా వెంటనే రావలెను.

పున్నం వీరరాఘవులు,
అగ్రికల్చరల్ పేష్కు
నడిగూడెం (నల్లగొండజిలా)

GUARANTEED SMOOTH WRITING
NEW
ANODISED CAP, GOLD, SILVER OR SATIN FINISH. PRICE RS 4/50
WESTEND
SRICHAND & BROS.
71 Canning St Calcutta 1
235 Janjikar St Bombay 2

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ జూన్ 20

ఎజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగుడైరెక్టరు నేడు అందజేసిన ది 15-6-64 ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

నంబర్లు:	విజయవాడ	రు 46 64	34 98
,,	కాకినాడ	47 33	35 50
,,	చిత్తూరు	53 33	40 00
అక్కుళ్లు	ఎజయవాడ	41 32	30 98
,,	తాడేపల్లిగూడెం	42 67	32 00
	కాకినాడ	42 66	32 00
,,	ఆముదాలవలస	44 66	33 50
సన్నకృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	44 00	33 00
సన్నాలు	ఆముదాలవలస	46 00	34 50
మొలకొలుకులు:	నెల్లూరు	47 06	35 50

మిల్లు బియ్యం

నంబర్లు: విజయవాడ	రు.	74 00
కాకినాడ		75 02
అక్కుళ్లు విజయవాడ		61 50
,, తాడేపల్లిగూడెం		64 66
,, కాకినాడ		63 66
,, ఆముదాలవలస		—
సన్నకృష్ణ కాటుకలు: తాడేపల్లిగూడెం		70 27
నంబర్లు చిత్తూరు		65 48
సన్నాలు ఆముదాలవలస		—
మొలకొలుకులు: నెల్లూరు		75 50

వేరుశనగ

కాయలు	విజయవాడ	72 60
,,	నంద్యాల	85 00
,,	ఆదోని	89 00
,,	విజయనగరం	80 00
పప్పు	విజయవాడ	106 25
,,	నంద్యాల	112 50
,,	ఆదోని	118 00
,,	విజయనగరం	122 66
నూనె	విజయవాడ	222 50
,,	నంద్యాల	214 00
,,	ఆదోని	218 00
,,	విజయనగరం	232 22

ఆముదాలు

కందులు:	విజయవాడ	రు 80 00
,,	గుంటూరు	80 00
,,	ఆముదాలవలస	78 34
మినుములు:	విజయవాడ	69 00
,,	గుంటూరు	70 00
,,	ఆముదాలవలస	61 33
పెసలు:	విజయవాడ	82 00
,,	గుంటూరు	79 00
,,	ఆముదాలవలస	79-51
శనగలు:	విజయవాడ	66 00

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	50 00
నంద్యాల:	పచ్చవి	46 00

బెల్లం

ఆనకాపల్లి:	మొదటిరకం	77 70
,,	మూడవరకం	62 40
చిత్తూరు	మొదటిరకం	80 87
,,	మూడవరకం	70 00

జీడిపప్పు

నేటిపాలెం: అమెరికన్‌రకం	రు.	614 00
,,	దేశవాళి	591 00
,,	బద్దలు	627 00
,,	ముక్కలు	440 00

మిర్చి

జి2 ఒకటవ రకం గుంటూరు		165 00
జి రెండు 2వ రకం		175 00
జి2 దర్ల రకం	,,	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	600 00	610 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు) కొత్తవి: పాతవి

విజయవాడ:	180 00	220 00
రాజమండ్రి	140 00	190 00
పాలకొల్లు:	175 00	210 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 128 50
,,	కాస్పూరు	139 50
,,	దుంపలు	110 00
కడపలో	కొమ్ములు	118 00
,,	దుంపలు	100 00

జనపనార

విజయనగరం:	మొదటిరకం	66 93
	రెండవరకం	61 62
	మూడవరకం	57 60
ఆముదాలవలస	మొదటిరకం	60 00
	రెండవరకం	57 33
	మూడవరకం	54 66

నాగార్జునసాగర్ ఖర్చులో సగం కేంద్రం భరించే సూచన

పెద్ద ప్రాజెక్టుల విషయమై కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు జరపనున్న పథకం ప్రకారం

న్యూఢిల్లీ జూన్ 18

ఆంధ్రలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరించడానికి నిర్ణయించుకొన్నట్లు తెలుస్తోంది

ప్రతి ఒక్క రాష్ట్రంలోనూ ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు లేదా సకలార్థక ప్రయోజనాలను సాధించే ప్రాజెక్టుకుగాని అయ్యే ఖర్చులో సగాన్ని కేంద్రం భరించాలన్న పథకంలోని భాగంగానే నాగార్జునసాగర్‌కుకూడా అయ్యే ఖర్చులో సగాన్ని ఢిల్లీ భరించగలదని తెలుస్తోంది

ప్రత్యేకంగా సహాయం చేయదగిన ప్రాజెక్టులు క్రింద కి ఇవి వస్తాయి 20 కోట్ల రూపాయలకుపైగా ఖర్చుఅయ్యే ప్రాజెక్టులకుమాత్రమే కేంద్రం ఈ విధంగా సహాయం అందుతుంది.

ఈ విధంగా ప్రత్యేకంగా కేంద్రం సహాయపడటానికి ఎన్నిక చేసిన ప్రాజెక్టులలో యీ క్రింది వున్నాయి:

నాగార్జునసాగర్ (ఆంధ్ర), గండక్ (బీహార్) తవ (మధ్యప్రదేశ్) ఎగువకృష్ణ (మైసూరు) బియాస్ ప్రాజెక్టులు రెండూ (పంజాబు), రాజస్థాన్ కాలువ (రాజస్థాన్) రామగంగ(ఉత్తరప్రదేశ్) నర్మద (గుజరాత్) భీమ ప్రాజెక్టు (మహారాష్ట్ర)

ఈ ప్రాజెక్టులకు మొత్తం 613 కోట్ల 91 లక్షల రూపాయలు అప్పుపెట్టవలసి వుందని, కేంద్ర ప్రభుత్వ అంచనా ఇందులో 510 కోట్ల 71 లక్షల రూపాయలు అప్పుపెట్టవలసివుంది. ఇంకా మిగిలివున్న మూడో నాలుగో ప్రణాళికా పంచవర్షాల్లో ఈ మొత్తాన్ని కేంద్రం సహాయం చేయగలిగితే 54 లక్షల 27 వేల టన్నుల ఆహార, వాణిజ్య పంటలను పండించవచ్చునని, వాటి విలువ 146 కోట్ల 90 లక్షల రూపాయలు వుండగలదని భావించబడుతున్నది.

పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని తలపెట్టిన రాష్ట్రాలవద్ద చిన్న ప్రాజెక్టుల కోసం తగినంత డబ్బు లేక అవస్థపడుతున్నాయనే విషయాన్ని కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం గమనించుకొనివుంది. ఈ కారణంగా ఇటు పెద్ద ప్రాజెక్టులు, అటు చిన్న ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం సంభవిస్తున్నది. పెట్టుబడులు పెట్టినా ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంవలన అదనపు ఆహారోత్పత్తి జరగకుండా పోతున్నది

ఈ సందర్భంలో పెద్ద ప్రాజెక్టులకు రాష్ట్రాలు తగినంత డబ్బు ఖర్చుపెట్టలేకపోతున్నందున అవి మధ్యలో ఆగిపోవడం కూడా జరగడం సంభవిస్తున్నది.

ఈ కారణంగా సహాయం చేయడానికి కేంద్రం ముందుకు వచ్చింది.

న్యూయార్కు ప్రపంచ ప్రదర్శన శాలలో నెహ్రూ ఎగ్జిబిషన్

సెప్టెంబరులో ఏర్పాటు

న్యూఢిల్లీ జూన్ 19

న్యూయార్కులోని ప్రపంచ ప్రదర్శనశాలలో నెహ్రూ జీవితానికి కృషికి సంబంధించిన ఒక ఎగ్జిబిషన్‌ను సెప్టెంబరులో ఏర్పాటు చేయడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది

ఈ ఎక్జిబిషన్ ప్రధానంగా నెహ్రూ జీవితానికి సంబంధించిన ఫొటోలు, గ్రంథాలపై ఆధారపడి వుంటుంది.

ప్రధాని నెహ్రూ జీవితానికి సంబంధించిన ఫిలిమ్‌లను ప్రదర్శించడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇందుకు సంబంధించిన పని అంతా భారత ప్రభుత్వ ప్రధాన సమాచార ఆఫీసరుకు అప్పగించబడింది. శ్రీ నెహ్రూకు సంబంధించిన ఫోటోలను, ఫిలిమ్‌లను స్వదేశంనుండి విదేశాలనుండి అన్నిటినీ సేకరించుతారు.

సేలంలో జౌళిమిల్లు మూసివేత

విద్యుచ్ఛక్తి కోతఫలితంగా

సేలం, జూన్ 19

సేలంలోవున్న రెండు జౌళిమిల్లులు- శ్రీ రాజేంద్రమిల్లు శ్రీ జవహర్‌మిల్లు నూటికి నూరుపాళ్ళు విద్యుచ్ఛక్తిని కోతకోయటం మూలంగా తమ ఉత్పత్తిని ఆపివేశాయి.

తత్ఫలితంగా ఈ రెండు మిల్లులలోనుగల దాదాపు మూడువేల మంది కార్మికులు పని లేకుండా వుండవలసి వచ్చింది.

న్యాయవాదికి జరిమానా రద్దు

కలకత్తా జూన్ 20

కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బి యన్ శ్రీవాస్తవ శ్రీ ఆర్ కె సన్యాల్ అనే న్యాయవాదికి విధించిన 5 రూపాయల జరిమానాను వున్నతంహరించుకొన్నారు

శ్రీ బెనర్జీ తీర్పుకు తాము తెచ్చిన అత్యంత రాష్ట్ర మరో న్యాయమూర్తి శ్రీ డి దాసు వున్నతంహరించు కున్నారు

జూన్ మొదటి తేదీన ఒక కేసు విచారణ సందర్భంలో కోర్టును దిక్కరించాడంటూ న్యాయవాది శ్రీ సన్యాల్‌ను న్యాయమూర్తి బెనర్జీ జరిమానా విధించారు అతను క్షమాపణ చెప్పకున్న శ్రీ బెనర్జీ యీ జరిమానాను రద్దు చేయరాదని నిర్ణయించారు అయితే అదే బెంచీపై న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న సహ న్యాయమూర్తి యిందుకు అభ్యంతరం చెప్పారు

రాజమండ్రి మునిసిపల్ పౌరసమితిలో క్రమశిక్షణ చర్యలు

రాజమండ్రి జూన్ 18

రాజమండ్రి మునిసిపల్ పౌరసమితి అత్యవసర సమావేశం శ్రీ జి. ఎస్. బాలాజీ దాసు అధ్యక్షతను జరిగింది

ఇటీవల మునిసిపల్ కౌన్సిల్‌లో కొందరు పౌరసమితి సభ్యుల వర్తనను దర్శించిన మీదట శ్రీ వంకాయల సుబ్బారావును చీఫ్‌విప్‌గానూ శ్రీ కుందూరు వీరభద్రస్వామిని పౌరసమితి సభ్యత్వంను డి తొలగిస్తూనూ తీర్మానించాడు చైర్మన్ శ్రీ నిడమర్తి నరసింహంగారు సమావేశానికి రానందున వారుహాజరయ్యే మరో సమావేశంలో చైర్మన్ విషయం నిర్ణయించుటకు తీర్మానించారు.

పౌరసమితినుండి చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ నిడమర్తి నరసింహ ఇటీవల పౌరసమితికి వ్యతిరేకంగా అధికారులతో కలసి వ్యవహరిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో భారతదేశంలో ఉన్న కాంటీకులు చేసిన రు 47 లక్షల నగదులను బర్మా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి యివ్వకుండా రద్దుచేసింది.

* * *

బీహార్‌లో రెండు వందల జరవై సహకార వ్యవసాయ క్షేత్రాలు ఏర్పాటు చేశారు

సంయుక్త ప్రకటనకై డెన్మార్క్ ప్రధానితో కృశ్చేవ్ చర్చలు

కోపెన్‌హాగన్ జూన్ 19

డెన్మార్క్-ప్రధాని అల్డ్రిచార్ సోవియట్ ప్రధాని కృశ్చేవ్ రేపుదయం విడుదల చేయనున్న సంయుక్త ప్రకటన అంశంపై ఏకాభిప్రాయం కుదిరింది రేపుదయంతో కృశ్చేవ్ డెన్మార్క్ పర్యటన పూర్తవుతుంది

ఈ సంయుక్త ప్రకటనను రూపొందించేందుకు నేటి ఉదయం కృశ్చేవ్ రెండు కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు మధ్యాహ్నం సమయానికి ఉభయ ప్రధానుల సంప్రదింపులు ముగిశాయి

వాణిజ్య వ్యవహారాలతోపాటు, అనేక అంతర్జాతీయ విషయాలను గురించి తాము స్నేహపూర్వక, సంభాషణలు జరిపామని కార్ల్ తర్వాత పత్రికలవారితో అన్నాడు.

"అణ్వస్త్ర పరీక్ష నిషేధాల గురించి మేము చర్చలు జరపలేదు అన్నారాయన

ఈ సంభాషణల అనంతరం కార్ల్‌అల్పిన ఒక విందుకు కృశ్చేవ్ హాజరయ్యాడు.

విందు సందర్భంలో ఎవ్వరూ దీర్ఘ ఉపన్యాసాలు ఇవ్వలేదు

టోస్టు ఇవ్వడానికి కృశ్చేవ్ లేచి నిలబడుతూంటే కార్ల్ కూడా కృశ్చేవ్ దంపతులకు టోస్టు యిచ్చాడు.

మధ్యాహ్నం నుండి ఒక వ్యవసాయ ప్రదర్శన స్థలానికి కృశ్చేవ్ వెళ్ళాడు అక్కడ దూడలున్న మూడు ఆవుల్ని ఒక ఆబోతును రైతులు కృశ్చేవ్‌కు బహుమతిగా యిచ్చారు

డెన్మార్క్ వ్యవసాయికులు గుర్రాల నువాడనందుకు ఆయన తన విచారాన్ని వెలిబుచ్చారు

ఆల్విన్ రిఫ్రిజరేటర్లు

మావద్ద రెడీ స్టాకునుండి దొరుకునని తెలియజేయుటకు సంతసించుచున్నాము



ఆల్విన్	ఆల్విన్ ప్రెస్టిజ్ కోల్డ్
(44 లెపాసిటీ గలది)	(625 లెపాసిటీ గలది)
వెల రు 1,090-00	వెల. రు. 1,500-00

* పన్నులు అదనం * సర్వీసు గ్యారంటీ కలదు

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరిజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:

పద్మజా కమర్షియల్ కార్పొరేషన్

H O రాజగోపాలాచారి వీధి

గవర్నరుపేట : విజయవాడ-2 : ఫోన్ 498

బ్రాంచి ఆఫీసులు: గుంటూరు, భీమవరం

(6 వ పేజీ తరువాయి)

సాహసాన్ని మూరిపోస్తున్నాయి

ఆ రాత్రే మరల పడుగు ఎళ్ళిక తీసుకొని పాటిగడ్డకు చేరి ది ఆశ చూచిన ప్రతివోటూ పాడుచు చేయనారంభించి ది ఎక్కడ త్రవ్వుతుందో ఎందుకు త్రవ్వుతుందో ఆమెకే అర్థం కావటంలేదు

అన్నమ్మ వళ్ళు జ్వరంచేత కగలు పొగలు చెలరేగింది కలత నిదురకో దంపొడ్డు దంపొడ్డు అంటూ గాపు కేకలు బంగారం-బంగారం అంటూ నువరి తుం అన్నమ్మ తల్లికి గుండె దక్కలయింది

తెల్లవారగానే ద్రతుకు వెతుకవలసిన వ్యవసాయిలుంతా ఎపులకుబోతున్నారు నాంచారమ్మ పుట్టి తన్మయంచాని అశ్చర్యంగా అడిగాడు

మట్టికోసం తవ్వుతున్నా నని చెప్పేసింది కాని వాట్టలో పేగులు లెక్కించే వాడు నాంచారమ్మ ఆశకు అంతనాపేశాడు

అన్నమ్మ తల్లికి కూతురు పరిస్థితి భయాన్ని నింపింది హృదయంలో నాంచారమ్మ ఏవో అపూర్వత్వం చేసిందనీ తన విద్ద పరిస్థితిని, చెప్పుకు రి ఇందుగు పొరుగుల్లో

కానీ లాభం లేకపోయి ది. ఎవరూ అంతగా పట్టించుకోలేదు పెదవి దాటిన మాట వృధివిదాటినట్లముంది. ఊరంతా ఐక్ష కట్టారు వాకిళ్ల ముందు ఎరకలు పోయాలని కొందరు ఎడ్లబండ్లు - మరికొందరు దున్నపోతుల బండ్లు - ఇంకా మరికొందరు గాడిదలను పనాతం పూరుతా కదిలి ది. వేలాదిజనం తరునాళ్ళకు బయలుదేరినట్లే బయలుదేరారు.

ఇంతకీ విచిత్రమేమంటే: వారందరికీ బంగారంమీద ఆశే: ఆ ఆశతోనే తరలి వచ్చారు వారు కాని ఏ ఒక్కరూ ఇతరులకు చెప్పుకోలేదు బంగారం కోసం వచ్చామని అందరూ ఆ మట్టిలోను చి బంగారం దొరుకుతు దని కొందరు ఆశతో పాటిగడ్డను పెద్ద గొయ్యి కొట్టేశారు.

అందరిని ఆ వహించిన ఆశ గడ్డను పెకలింది గందిచేసింది. పూరి వీధులన్నీ మెరకచేసింది మా యింటి ముందుకుంటే మా ఇంటి ముందుకని పాతులు చెప్పుకుంటూ వారంతా పాటిగడ్డ చెరువుచేసి ఊరు మెరకచేశారు

కళ్ళల్లో జ్యోతులు పెట్టుకొని మట్టినిపరీక్ష చేశారు కుళ్ళగించారు. నెరిపారు. ఫలితంగా కొందరికి బంగారు-కొందరికిమెడి - కొందరికి యిత్తడి పాత్రలూ దొరికాయి మరి కొందరు దురదృష్టవంతులకు కుండ పెంకులే దొరికాయి

రోజులు గడిచి వారం తిరిగిందో లేదో పాటిగడ్డ కొత్త చెరువయింది.

జ్వరంతో కన్నుమూసిన అన్నమ్మనిజంగా, పాంతంగా ఈ లోకంచూడదలచలేదని శ్వాస ఆపేసింది

నాంచారమ్మకు వూరి జనాన్నిచూచి అందరాని ఆశకనుపించి, మతిపోయి వీధుల్లో తిరుగుతోంది వీధుల్లోపోసిన మట్టిని పిడికిళ్ళతో ఎత్తిపోస్తూ నా బంగారమ్రోయ్ నాబంగారమ్రోయ్" అంటూ వెర్రికేకలు పెడుతూ వూరి వారికి శాపనార్థాలు పెడుతూంది

ఆ స్థితిలో కూడా తండ్రి బుజాన కాటికి పోతున్న అన్నమ్మనాంచారమ్మ కంటబడేసరికి తన ఆశకువనిదాన్ని బలిచేశానని గ్రహించు కోగలిగింది పిచ్చిదయిపోతూ

అన్నమ్మా! అన్నమ్మా" అంటూకేక వేసుకు టూ రాత్రులు పగట్లు వీధులన్నీతిరుగుతోంది వెన్నెల రాత్రులూ చీకటి రాత్రులూ గడిచిపోయాయి.

ఒక రోజు

నాంచారమ్మ అన్నమ్మ తల్లివగరకు మొహరీల కుడ తెచ్చి యిచ్చి అన్నమ్మ దేవత యింది, రోజూ కాకు కానవస్తూనేవుంది చెరువు కట్టమీద గుడి కట్టిందు, నేను వెళ్లిపోతున్నా" అని వెళ్లిపోయింది.

నాంచారమ్మ బ్రతికుండీ చిత్తి ఎక్కడకో పోయింది - చనిపోయిన అన్నమ్మ బ్రతికున్న వారికి స్వప్నాల్లో నిత్యం కనబడుతూనే వుందట

అన్నెమూ పున్నెమూ ఎరగని ఆ బాల హత్య అవాల గోపాలాన్ని కన్నీటిపు చి ది

అన్నమ్మ గుడి చెరువు గట్టున వెలిసింది - అన్నమ్మ - ఏటుపుకు వరికే ఒక దేవతయి వెలిసింది.

రాష్ట్రపతి యోగ్యతా పత్రం పొందిన చిత్రం

జూన్ 25 విడుదల

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు చిత్రం

కులగోత్రాలు

కథ దర్శకత్వం K ప్రత్యగాత్మ సంగీతం

నిర్మాత. ఎ వి. సుబ్బారావు

జూన్ 27 విడుదల!

సంపాదకవర్గం: కాళ్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విశాలసమితి తరపున ఎడిటర్ ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాళ్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర అర్టు ప్రింటర్ విజయవాడ-4